ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబాబాద్
మంగళవారం 19 నవంబరు 2024





అభివృద్ధి.. పట్టాలెక్కుతోంది

ఓరుగల్లుపై సర్కారు ప్రత్యేక దృష్టి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

ఓరుగల్లు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. దశాబ్దాల తరబడి కలగా మిగిలిన అభివృద్ధి పనుల్లో కదలిక మొదలైంది. హైదరాబాద్‌కు దీటుగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలనే తపనతో ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోంది. దీంతో 50ఏళ్లుగా ఎదురు చూస్తున్న నగర మాస్టర్ ప్లాన్.. 30ఏళ్లుగా పడకేసిన భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థపై మళ్లీ ఆశలు చిగురించాయి. ఎయిర్‌పోర్టు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, మాడవీధులు, కాళోజీ కళాక్షేత్రం కార్యరూపం దాల్చుతున్నాయి. ఇలా ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులు పట్టాలెక్కుతుంటే.. మరుగున పడిన నియో మెట్రో రైల్ ప్రాజెక్టు.. మడికొండలో ఐటీ హబ్, సైనికల్ స్కూల్ లాంటి వాటిపై మంగళవారం హనుమకొండ సభలో సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇస్తారనే ఆశతో ఓరుగల్లువాసులు ఎదురుచూస్తున్నారు.

భూగర్భ డ్రెయినేజీకి రూ.4,170కోట్లు


వరద భయంతో వణికిపోతున్న వరంగల్ వాసులకు ప్రభుత్వం భరోసా ప్రకటన చేసింది. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ (యూజీడీ) నిర్మాణానికి రూ.4,170 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. 30 ఏళ్లుగా ఈ యూజీడీ కోసం ఎదురు చూస్తున్న నగరవాసుల కల ఎట్టకేలకు తీరనుంది. వరద ముంపును తప్పించేందుకు 1995లో అప్పటి అధికారులు వరంగల్‌లో భూగర్భ డ్రెయి నేజీ వ్యవస్థపై పలుమార్లు సర్వేలు నిర్వహించారు. పెర గుతున్న జనాభా, కాలనీలకు అనుగుణంగా సుమారు రూ.125కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు తయారు చేశా రు. అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఫలితం లేకుండా పోయింది. ఆ తరువాత 2016లో అప్పటి కలెక్ట ర్ ఆమ్రపాలి నేతృత్వంలో ఈజీఐఎస్ సంస్థతో కలిసి కా ర్పొరేషన్ అధికారుల బృందం సర్వే నిర్వహించింది. ము రుగునీటి పారుదల వ్యవస్థను క్రమబద్ధీకరించేందుకు డీపీఆర్‌ను సిద్ధం చేశారు. నగరంలో విలీనమైన 42 గ్రామాలతో పాటు నగరం మొత్తం భూగర్భ డ్రెయి నేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సుమారు రూ.2,500కోట్లతో ప్రాథమికంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూగర్భ డ్రెయినేజీపై దృష్టిసారించకపోవటంతో అది మరుగున పడింది. గత పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏప్రిల్ 24, మే 7వ తేదీన జరిగిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా భూగర్భ డ్రెయినేజీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సీఎం తన హామీ మేరకు గత జూన్ 29వ తేదీన వరంగల్ పర్యటనలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీపై అధికారుల సమీక్షించారు. సీఎం ఆదేశాలతో కార్పొరేషన్ అధికారులు భూగర్భ డ్రెయినేజీపై ప్రాథమిక అంచనాలను రూపొందించటంతో ప్రభుత్వం రూ.4,170కోట్లు విడుదల చేసింది. దీంతో నగరవాసులకు 30ఏళ్ల కలను సీఎం రేవంత్‌రెడ్డి సాకారం చేశారనే టాక్ వినబడుతుంది.

ఎట్టకేలకు అమల్లోకి కొత్త మాస్టర్ ప్లాన్

వరంగల్ నగరాభివృద్ధిలో కీలకమైన మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయడానికి 52ఏళ్లు పట్టింది. 1972లో తయా రు చేసిన మాస్టర్ ప్లాన్ మాత్రమే ఇప్పటికీ అమల్లో ఉండగా.. ప్రతీ 20ఏళ్లకు ఒకసారి మాస్టర్ ప్లాన్‌ను త యారు చేయాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంతో వరంగల్ మా స్టర్ ప్లాన్ అమల్లోకి రాకుండా పోయింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2041 మాస్టర్ ప్లాన్ తయారు చేసినా 2016 నుంచి పెండింగ్‌లో ఉంది. దీంతో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత కూడా విస్తరణతో పాటు 2041 మాస్టర్‌ప్లాన్‌కు కొంత మార్పులు చేర్పులు చేసి ప్రభు త్వం ఆమోదించింది. దీంతో వరంగల్‌కు 52ఏళ్ల తరువా త కొత్త మాస్టర్ ప్లాన్‌ను

మిగతా 5వ పేజీలో...

- రెండో రాజధాని స్థాయిలో తీర్చిదిద్దేలా కార్యాచరణ
- పెండింగ్ పనులు పూర్తికి భారీగా నిధుల మంజూరు
- 50 ఏళ్ల తరువాత అమల్లోకి వరంగల్ మాస్టర్ ప్లాన్
- మూడుదశాబ్దాల కలను సాకారం చేస్తూ భూగర్భ డ్రెయినేజీకి రూ.4,170కోట్లు
- ఎయిర్‌పోర్టుకు ప్రధాన అడ్డంకుల తొలగింపులో ప్రభుత్వం సక్సెస్
- మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులపై కొరియా కంపెనీలతో చర్చలు
- రూ.వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారంతో ప్రజల పులకింత
- మడికొండ ఐటీ హబ్‌పై హామీలు లభించేనా?
- నేడు కాంగ్రెస్ ప్రజాపాలన మహిళ శక్తి విజయోత్సవ సభ
- హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో విస్తృత ఏర్పాట్లు



కాళోజీ కళాక్షేత్రం

ఏ పనులకు ఎంతంటే..

ప్రజాపాలన ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా విజయోత్సవ వేడుకలను నిర్వహిస్తు న్న క్రమంలో హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రై సిటీల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణ యాలు తీసుకుంది. మహానగరం అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.4962.47 కోట్లు కేటాయిం చింది. వీటిలో కొన్ని పనులకు పరిపాలన అనుమతు లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

- వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ : రూ.4,170 కోట్లు
- మామునూరు ఎయిర్ పోర్ట్ భూసేకరణ: రూ.205కోట్లు
- కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్: 160.92 కోట్లు
- టెక్స్ టైల్ పార్కులో రోడ్లు, స్కూల్స్ సదుపాయాలు : రూ.33.60 కోట్లు
- టెక్స్ టైల్‌పార్క్ నిర్వాసిత రైతులకు ఇందిరమ్మ ఇళ్లు : రూ. 43.15 కోట్లు
- కాళోజీ కళాక్షేత్రం : రూ.85 కోట్లు
- పరకాల నుంచి ఎర్రగట్టు గుట్ట వరకు రోడ్డు విస్తరణ : రూ.65 కోట్లు
- నయీమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం: రూ.8.30కోట్లు
- వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ బిల్డింగ్‌కు : రూ. 32.50 కోట్లు
- ఇన్నర్ రింగ్ రోడ్: రూ.80 కోట్లు
- భద్రకాళి ఆలయం వద్ద పాలిటెక్నిక్ కాలేజీ కొత్త భవనానికి : రూ.28 కోట్లు
- గ్రేటర్ వరంగల్ పరిధిలో రోడ్లు : రూ. 49.50
- వరంగల్ ఉర్దూ భవన్, షాదీ ఖానాకు : రూ. 1.50 కోట్లు



మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

ఏడాదిలోనే హామీలను నెరవేరుస్తున్నాం

- హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ అభివృద్ధి
- ఇదే ముఖ్యమంత్రి లక్ష్యం
- బీఆర్ఎస్‌వి మాటలు, మావి చేతలు
- మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ

5



'నియో రైలు' పరుగులుపెట్టేనా?

- వరంగల్ మహానగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్
- 2019లోనే రూ.1,341కోట్ల అంచనాలతో మెట్రోకు ప్రతిపాదనలు
- గ్రీన్‌సిగ్నల్ ఇవ్వని గత ప్రభుత్వం.. ఐదేళ్లుగా కలగానే ప్రాజెక్టు

4



ప్రజాపాలన విజయోత్సవ సభ కోసం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లు

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్ష

రెండోరోజు పేపర్-3కు 4321 మంది హాజరు



తొర్రూరులో సమత డిగ్రీ కళాశాల సెంటర్‌లో పరీక్ష రాసి బయటకు వస్తున్న అభ్యర్థులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి):మహబూబాబాద్ జిల్లాలో సోమవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీఎస్‌పీఎస్సీ) రెండో రోజు నిర్వహించిన గ్రూప్-3 పేపరు-3 పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఉదయం 10:00 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12:30 వరకు జరిగిన పేపర్-3 (ఎకానమి అండ్ డెవలప్‌మెంట్) పరీక్షకు అభ్యర్థులు ఉదయం 8:30 గంటల నుంచే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. జిల్లాలో 7592 మంది అభ్యర్థులు గ్రూపు-3 పరీక్ష రాయనుండగా జిల్లా కేంద్రంలో 13 సెంటర్లు, తొర్రూరు డివిజన్ కేంద్రంలో 8 సెంటర్లు మొత్తం 21 కేంద్రాలను ఏర్పాటు చేశారు. రెండోరోజు పేపరు-3కు 7592 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాను ండగా 4321 (56.91 శాతం)మంది హాజరు కాగా 3271 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల్లోని ప్రతి గదిలో సీసీ కెమెరాల నిఘాలో అభ్యర్థులు పరీక్షలు రాశారు. పోలీసు బందోబస్తు నడుమ నిర్వహించిన పరీక్ష సెంటర్ల వద్ద వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచి అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రూపు-3 పరీక్షను రెండు రోజులు ప్రశాంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందికి జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణ రీజనల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బలరాంనాయక్, అబ్జర్వర్ అజయ్‌కుమార్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



గ్రూపు-3 పరీక్ష ముగిసిన అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతున్న అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

జిల్లాలో తగ్గుతున్న ఉష్ణోగ్రతలు

మహబూబాబాద్ టౌన్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రోజుకు రోజుకు ఉష్ణోగ్రతలు తగ్గుతుండడంతో చలి తీవ్రత పెరుగుతూ వస్తోంది. కార్తీక పర్వదినం రోజు నుంచి చలి తీవ్రత బాగా పెరిగింది. సాయంత్రం అయిందంటే చాలు చలి పెరుగుతోంది. ఉదయం వేళల్లో 8 గంటల వరకు చలి బాగా ఉంటుంది. ఈ సంవత్స రంలో వేసవిలో ఎన్నడు లేనంతంగా ఉష్ణోగ్రతలు పెరగడంతో ఎండకు ప్రజలు అల్లాడి పోయారు. చలి కాలంలో కూడ ఈ సంవత్సరం ముందుగానే ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో చలి తీవ్రంగా పెరగడం విశేషం. జిల్లాలో ఆదివారం కనిష్ట ఉష్ణోగ్రత 16.4 డిగ్రీలు నమోదు కాగా గరిష్ట ఉష్ణోగ్రతలు 35.3 డిగ్రీలు నమోదయ్యాయి. తాజాగా సోమవారం కనిష్ట ఉష్ణోగ్రతల 14 డిగ్రీలు, గరిష్ట ఉష్ణో గ్రతలు 34.7 డిగ్రీలు నమోదయ్యాయి. ఒక్క రోజులో ఉష్ణోగ్రతలు తగ్గడంతో చలి పెరిగింది.

రైతుకు మేలు చేయడమే వ్యవసాయ విద్య లక్ష్యం

వరంగల్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ బలరాం



కల్వలలో రైతు సదస్సులో పాల్గొన్న వ్యవసాయ విద్యార్థులు, కళాశాల డీన్, రైతులు

కేసముద్రం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : రైతుకు మేలు చేయడమే లక్ష్యంగా వ్యవసాయ విద్యార్థులు వి జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని వరంగల్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ఎం.బలరాం సూచించారు. ఆ కళాశాలకు చెందిన బీఎస్సీ వ్యవసాయ చివరి సంవ త్సర విద్యార్థులు కేవీకే మల్యాల పర్యవేక్షణలో ఆరునెల లపాటు 'గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్ర మం'లో భాగంగా కల్వలలోని వివిధ రైతుల వద్ద క్షేత్ర శిక్షణ పొందుతున్నారు. ఈ విద్యార్థుల ఆధ్వర్యంలో క ల్వలలో సోమవారం రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శ న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డీన్ మాట్లాడుతూ ఈ శిక్షణతో వ్యవసాయ విద్యతోపాటు జీ వన నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పు స్తకాల్లో నేర్చుకున్న అంశాల అమలులో ఎదురయ్యే స వాళ్లు అనుభవంలోకి వస్తాయని తెలిపారు. గ్రామంలో ప్రగతిశీల రైతుల వద్ద విద్యార్థులు మరిన్ని నైపుణ్యాల ను నేర్చుకుంటున్నారని తెలిపారు. ఈ శిక్షణలోని రైతు ను వ్యవసాయ విద్యార్థి తన జీవితాంతం గుర్తుపెట్టు కుంటాడని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సంతోష్, స్వాతి, కేవీకే సమన్వ యకర్త ఎస్.మాలతి, శాస్త్రవేత్తలు ఎన్.కిషోర్‌కుమార్, ఇ.రాంబాబు, కాంత్రికుమార్, ఏవో బి.వెంకన్న, ఏఈవోలు రాజేందర్, వి.లావణ్య, అన్నదాత రైతు సంఘం బాధ్యులు ఆకుల సుధాకర్, చింతనూరి రమేష్, సామల రమేష్, గండి శ్రీనివాస్, కొంతం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆలస్యంగా.. చేప పిల్లల పంపిణీ


● పైగా తగ్గిన సైజు.. నాసిరకం ● పట్టించుకోని అధికారులు

గూడూరు, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఏటా చెరువులు, కుంటల్లో ఆగస్టు చివరి వారం వరకు ఉచిత చేపపిల్లల పథకాన్ని ప్రారంభించి రెండు నెలల్లో పూర్తి చేయాలి. టెండర్ ప్రక్రియ నుంచి మొదలుకుని పంపిణీ వరకు ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో జరగాలి. అందుకు సీడ్ నాణ్యత, ఆరోగ్య పరిస్థితిని మత్స్యశాఖ అధికారులు పరీక్షించి పంపిణీ చేయాలి. ఏడాదంతా నీరు ఉండే చెరువుల్లో 80-100 మిల్లీమీటర్ల చేపపిల్లలు, సీజనల్ ట్యాంక్ (చిన్న చెరువు)ల్లో 35-40 మిల్లీమీటర్ల సైజు చిన్న పిల్లలను నీటి విస్తీర్ణం బట్టి పోయాల్సి ఉంటుంది. కానీ ఈ ఏడాది పంపిణీ అంతా అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వం ఎలాంటి ప్రణాళికలు చేయకపోవడం, డిసెంబర్ వరకు గతంలో చేపపిల్లలను పంపిణీ చేసిన కాంట్రాక్టర్లకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించకపోవడంతో ఆలస్యమైంది. టెండర్లు పిలిచినప్పటికి వేలంలో పాల్గొనేందుకు సీడ్ ఉత్పత్తిదారులు ముందుకు రాలేదు. గూడూరు మండలంలో 88 చెరువుల్లో 14 సొసైటీలకు 7.59 లక్షలు 35-40 మిల్లిమీటర్ల చేప పిల్లలు పంపిణీ చేయనున్నారు. నీరుండే చెరువుల్లో 80-100 మిల్లిమీటర్ల చేపపిల్లలను, తొమ్మిది చెరువుల్లో

మిగతా 6వ పేజీలో...



గూడూరులో చేపపిల్లలను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో వీరస్వామి



సైజు తక్కువగా వచ్చిన చేపపిల్లలు



చేపపిల్లలను ఆలస్యంగా పంపిణీ చేశారు

- గైరబోయిన వెంకన్న, నాయకపల్లి, గూడూరు.

చేపపిల్లల పంపిణీ ఆలస్యంగా జరిగింది. నాసిరకం, పరిమాణం తక్కువగా ఉన్న చేపపిల్లలను పంపిణీ చేయడం మూలంగా చేప ఎదుగుదల ఉండదు. దీంతో మత్స్యకారులకు నష్టం వాటిల్లుతుంది. చెరువుల్లో 50 శాతం నీరు అయిపోయాక చేపపిల్లలను పంపిణీ చేయడం విడ్డూరంగా ఉంది. మత్స్య సహకార సంఘాలకు నిధులు కేటాయించి సొసైటీల ద్వార చేపపిల్లలు కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించాలి.

ప్రజలకు ఏంచేశారో సీఎం సమాధానం చెప్పాలి

- బూటకపు హామీలతో ఎన్నికల్లో గెలిచారు
- మహిళలకు రూ.2500, కల్యాణ లక్ష్మిలో తులం బంగారం ఏవీ?
- 2లక్షల ఉద్యోగాల పేరిట విద్యార్థులను మోసం చేశారు
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

5



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నెరవేరనున్న 'డివిజన్' కల

కాజీపేట రైల్వే జంక్షన్‌కు త్వరలో హోదా

విశాఖ జోన్‌తో కలిపి ప్రకటించే అవకాశం

సరిహద్దులపై అధికారుల ఆరా

ముందే చెప్పిన 'ఆంధ్రజ్యోతి'

కాజీపేట, నవంబరు 18 ఆంధ్రజ్యోతి): కాజీపేటకు రైల్వే డివిజన్ హోదాకు సుగమమైంది. కాజీపేట వాసుల చిరకాల వాంఛ అయిన రైల్వే డివిజన్ హోదా ప్రకటించడమే ఆలస్యంగా అన్న చందంగా రైల్వే ఉన్నతాధికారులు నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇదే విషయాన్ని ఈ గతనెల 29న 'ఆంధ్రజ్యోతి' లో 'డివిజన్ ప్రకటనే ఆలస్యం' అనే కథనం ప్రచురితమైంది. ఇదిలా ఉండగా సోమవారం కేంద్ర రైల్వే మంత్రి కార్యాలయం నుంచి సికింద్రాబాద్ రైల్వే ఉన్నతాధికారులకు సూత్రప్రాయంగా సమాచారం అందినట్లు తెలుస్తోంది. దీంతో సికింద్రాబాద్, కాజీపేట రైల్వే ఉన్నతాధికారుల్లో చలనం మొదలైంది. కొంతకాలంగా విశాఖ (సౌత్ సెంట్రల్ కోస్టల్ రైల్వే) డిమాండ్‌తో ఈమధ్యనే విశాఖ జోన్ ప్రకటించడానికి రైల్వేశాఖ అన్ని చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో సికింద్రాబాద్‌లో అత్యంత ప్రాధాన్యం కలిగిన కాజీపేట జంక్షన్‌కు కూడా డివిజన్ హోదా డిమాండ్ ఉండడంతో దీనిని కూడా విశాఖజోన్‌తో కలిపి ప్రకటించడానికి రైల్వే అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

సరిహద్దులపై ఆరా..

కాజీపేటకు రైల్వే డివిజన్ హోదాపై కేంద్ర రైల్వే శాఖ మంత్రిత్వశాఖ, రైల్వే ఉన్నతాధికారులు హద్దులపై ఆరాతీసి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. భువనగిరి లేదా ఆలేరు నుంచి ఢిల్లీ వైపు ఉన్న బల్లార్షా, వరంగల్ మీదుగా విజయవాడ వైపు ఉండే కొండపల్లి వరకు, మణుగూరు - సత్తుపల్లి సెక్షన్, రామగుండం మీదుగా వయా మణుగూరు, మేడారం, నూతనంగా నిర్మించే డోర్నకల్ - గద్వాల, నూతనంగా నిర్మించే నష్కల్ - హసన్‌పర్తి, నష్కల్ - చింతలపల్లి రైల్వే లైన్‌లను కలిపే నైసర్గిక స్వరూపంతో డివిజన్ సరిహద్దులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందులో కొన్ని మార్పులు చేర్పులు ఉండే అవకాశం సైతం ఉందని చెబుతున్నారు. అన్ని అనుకూలిస్తే విశాఖ జోన్‌తో కాజీపేట డివిజన్ ప్రకటన వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా కాజీపేట వాసుల చిరకాల వాంఛ అయిన కాజీపేటకు డివిజన్ హోదా త్వరలో నేరవేరబోతుందనే వార్తతో స్థానికులు సంతోషం వెలిబుచ్చుతున్నారు.

లక్నవరంలో చేపపిల్లల విడుదల

గోవిందరావుపేట, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్నవరం సరస్సులో జిల్లా మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షుడు పులుగుజ్జు వెంకన్న సోమవారం చేపపిల్లలను విడుదల చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మత్స్యకారుల అభివృద్ధి కోసం ఉచితంగా చేపపిల్లలను అందజేశారని అన్నారు. ఈప్రాంత మత్స్యకా రులు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఎఫ్‌ఎఫ్‌వో రమేష్, సిబ్బంది కృష్ణ, మౌనిక, నిహారిక, సొసైటీ డైరెక్టర్లు యాట రఘు, వెంకన్న, కె.రఘు, రమేష్, ఐలయ్య, కిరణ్, రమేష్, మత్స్యకారులు పాల్గొన్నారు.

జిల్లా గెజిటెడ్ హెచ్‌ఎం అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



లచ్చిరాం వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ (పీజీహెచ్‌ఎం) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజబాను చంద్రప్రకాశ్ సోమవారం ప్రకటించారు. జిల్లా కేంద్రంలో ఈ నెల 17న నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడుగా ఇస్లావత్ లచ్చిరాంనాయక్‌ను 4వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధానకార్యదర్శిగా తుమ్మ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా సమ్మెట వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్లుగా వాంకుడోతు బాలాజీ నాయక్, అనితదేవిలను ఎన్నుకున్నట్లు చంద్రప్రకాశ్ తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా బాధ్యులకు లచ్చిరాంనాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు రాజేందర్ పాల్గొన్నారు.

'నియో రైలు' పరుగులు పెట్టేనా?

- 2019లోనే రూ.1,341కోట్ల అంచనాలతో నియోకు ప్రతిపాదనలు
- కాజీపేట నుంచి వరంగల్ రైల్వేస్టేషన్ వరకు 21స్టేషన్లు, 15.5కి.మీల లైన్
- గ్రీన్‌సిగ్నల్ ఇవ్వని గత ప్రభుత్వం.. ఐదేళ్లుగా కలగానే ప్రాజెక్టు
- హైదరాబాద్‌లో రెండోదశ మెట్రోకు సన్నాహాలతో మళ్లీ తెరపైకి
- నగర విస్తరణ దృష్ట్యా మెట్రో రైలు మార్గాలను విస్తరించాలంటున్న ప్రజలు



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్):

ఓరుగల్లు గడ్డపై ఐదేళ్లుగా మెట్రో రైలు పరుగులు కలగానే మిగిలాయి. 2019లో హైదరాబాద్ తరహాలో చారిత్రక నగరంలో మెట్రో రైలు కోసం ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ట్రైసిటీని అనుసంధానిస్తూ 15.5కిలో మీటర్ల రైల్వే లైన్ నిర్మాణంతో పాటు ఇతర వాటికి కోసం రూ.1,341 కోట్లతో అధికారులు నియో ప్రాజెక్టు పేరుతో డీపీఆర్‌ను ప్రభుత్వానికి నివేదించారు. అయితే ఐదేళ్లుగా మెట్రో ప్రయాణానికి అడుగులు ముందుకు పడలేదు.

2019లోనే ప్రతిపాదనలు

వరంగల్ నగరం విస్తరిస్తుండంతో హైదరాబాద్ తరహాలో వరంగల్ నగరంలో మెట్రో రైల్ ఏర్పాటుపై గత ప్రభుత్వం సర్వే నిర్వహించింది. 2019 డిసెంబరు 24వ తేదీన అధికారులు కాజీపేట రైల్వేస్టేషన్ నుంచి వరంగల్ రైల్వేస్టేషన్ వరకు 15.5కిలో మీటర్ల వరకు మెట్రో లైన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వరంగల్ మెట్రోకు నియో ప్రాజెక్టుగా నామకరణం కూడా చేశారు. కూడా నిర్వహణలో ఈ రైల్‌ను నిర్వహించాలని అప్పట్లో నిర్ణయించారు. లైట్ రైల్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఎల్‌ఆర్‌టీఎస్) ద్వారా ఒకే దశలో ప్రాజెక్టు పూర్తి చేయాలని డీపీఆర్ రూపొందించారు. 2025లో ఈ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు రూ.1,341కోట్ల అంచనా వ్యయంతో వరంగల్ మెట్రో రైల్‌కు రూపకల్పన చేశారు. కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి వరంగల్ రైల్వే స్టేషన్ వరకు 15.5కి.మీల దూరంలో 7.1కిలో మీటర్లు రోడ్డు మార్గంలో, 8.4కి.మీలు ఆకాశ మార్గంలో రైల్వేట్రాక్ నిర్మించాలని నిర్ణయించారు. 2041నాటికి వరంగల్ జనాభా 20లక్షలకు చేరుకుంటుందని అంచనాతో మహారాష్ట్రలోని నాసిక్ నియో మెట్రో తరహాలో వరంగల్‌లో నిర్మించాలని ప్రతిపాదనలు చేశారు.

రబ్బరు టైర్లపై నడవటం నియో మెట్రో ప్రత్యేకత.

విద్యుత్ వ్యయం కూడా భారీగా ఆదా అవుతుందని అంచనా వేశారు. కాగా, 21 స్టేషన్లను ఏర్పాటుకు ప్రతి పాదనలు చేశారు. వీటిలో కాజీపేట రైల్వేస్టేషన్, ఫాతిమానగర్, ఎన్‌ఐటీ, అటవీశాఖ కార్యాలయం, సుబేదారి, రోహిణి ఆస్పత్రి, అదాలత్, నక్కలగుట్ట, అంబేద్కర్ జంక్షన్, పోలీస్ కమిషనరేట్, ప్రసూతి ఆస్పత్రి, హనుమకొండ చౌరస్తా, అలంకార్ జంక్షన్, ములుగు రోడ్డు, కేఎంసీ, ఎంజీఎం, పోచమ్మమైదాన్, ఎల్‌బీ నగర్, కాశిబుగ్గ, వెంకట్రామ టాకీస్, వరంగల్ రైల్వే స్టేషన్‌లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు చేశారు. 2021 మార్చిలో వరంగల్ మెట్రో నియో రైలు కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. అయితే కేంద్రంపై ఒత్తిడి లేకపోవటంతో వరంగల్ మెట్రోకు ఐదే ళ్లుగా బ్రేక్ పడిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

మెట్రో.. రూట్ మారేనా?

వరంగల్ మహానగరం ఐదేళ్లలో భారీగా విస్తరించింది. హైదరాబాద్ తరువాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. మామునూరు ఎయిర్‌పోర్టు పూర్త యితే వరంగల్ పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే సిద్ధంగా ఉన్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుతో పాటు మడికొండలోని ఐటీ హబ్‌కు కొత్త కల వచ్చే అవకా శాలున్నట్టు భావిస్తున్నారు. దీంతో వరంగల్ విస్తరణకు తగ్గట్టుగా మెట్రో రైల్‌ను విస్తరించి కొత్తగా డీపీఆర్‌ను రూపొందించాలనే డిమాండ్ వినిపిస్తోంది. కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి కాకుండా రాంపూర్ నుంచి వరంగల్ రైల్వే స్టేషన్ వరకు ఒక రూట్, మామునూరు ఎయిర్ పోర్టు నుంచి హంటర్ రోడ్డు మీదుగా అదాలత్ వరకు మెట్రో లైన్ కలిసేలా మరో రూట్, హసన్‌పర్తి నుంచి కాకతీయ యూనివర్సిటీ, పెద్దమ్మ గడ్డ మీదుగా ములుగు రోడ్డు నుంచి వరంగల్ రైల్వేస్టేషన్ వరకు మరో రూట్‌ను, వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి స్టేషన్ రోడ్డు, వరంగల్ చౌరస్తా, జేపీ ఎన్ రోడ్డు, మండి బజారు, పోచమ్మమైదాన్ వరకు మరో రూటుగా ఏర్పాటు చేస్తే వరంగల్ నగరవాసు లతో పాటు ఇతర ప్రాంతాల నుంచి నగరానికి వచ్చే వారికి ఉపయోగంగా ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును కూడా దృష్టిలో పెట్టుకుని మెట్రో సేవలు అందుబాటులోకి తీసుకరావాలనే చర్చ జరుగుతోంది. 2041నాటికి వరంగల్ నగర జనాభా 20లక్షల చేరు తుందని అప్పట్లో డీపీఆర్ తయారు చేశారు. అయితే మాస్టర్ ప్లాన్‌ను దృష్టిలో పెట్టుకుని మెట్రో రైల్ డీపీఆర్‌ను మార్చాల్సి వస్తుందని అధికారులు అభిప్రాయ పడుతున్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిపై మెట్రో ఆశలు

హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. అయితే 11 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు వరంగల్ మెట్రో రైల్‌పై దృష్టి పెట్టకపోవటం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ తరహాలో మెట్రో రైల్ మార్గాలను ఏర్పాటు చేయాలనే నగరవాసులు కోరుతున్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో పట్టాలెక్కని మెట్రో రైల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టాలని కోరుతున్నారు. పెరుగుతున్న నగర అభివృద్ధికి తగ్గట్టుగా మెట్రో రైలు అవసరమని, ఓరుగల్లుకు ఎన్నో ఇస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి మెట్రో రైలు ఏర్పాటుకు చొరవ చూపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అంతా నకిలీ మాయ!

- నట్టేట ముంచిన ఓ కంపెనీ వరి వంగడం
- లక్షల్లో నష్టపోయిన రైతులు
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం



నాసిరకంగా పెరిగిన వరిని చూపుతున్న రైతు మైనోద్దీన్

నర్సింహులపేట, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : నకిలీ విత్తనాలతో రైతులు నిండా మునుగుతున్నారు. ఈ ఖరీఫ్ సాజన్‌లో ఓ ప్రైవేటు కంపెనీకి చెందిన వరి వంగడం సాగుచేసిన రైతులకు కన్నీరే మిగిలింది. పంట చేను ఏపుగా రాకపోవడమే కాకుండా చేతికి అందివచ్చిన కాస్తంత వరిలో మాసం రోజుల నుంచి ఎన్ను బయటకు వస్తుండడంతో పాటు వచ్చిన ఎన్నులో కల్తీ (బెర్కీ) విత్తనాలు ఉండడం, ఒక ఎన్నులో సన్నరకం, మరొక ఎన్నులో దొడ్డురకం ఉండడంతో బాధిత రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగు పెట్టుబడికి రూ.వేలకొద్ది అప్పులు తెచ్చి సాగు చేసిన అన్నదాతలు లక్షల్లో నష్టపోయిన విషయం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నర్సింహులపేటకు చెందిన ఎమ్డీ మైనోద్దీన్ 10 కేజీల విత్తనం సంచులు ఒక్కొక్కటి రూ. 900 చొప్పున రూ.3600 కొనుగోలు చేసి ఎకరానికి రూ.20వేల చొప్పున 4 ఎకరాలకు పెట్టుబడిపెట్టి సాగును ప్రారంభించారు. చేతికి అందివచ్చిన కాస్తంత వరిలో మాసం రోజుల నుంచి ఎన్ను బయ టకు వస్తుండడంతో పాటు వచ్చిన ఎన్నులో కల్తీ(బెర్కీ) విత్తనాలు ఉం డడం, ఒక ఎన్నులో సన్నరకం, మరొక ఎన్నులో దొడ్డురకం ఉన్నది. అలాగే బారి లింగయ్య రెండు ఎకరాలు, లెక్కల సంపత్ ఎకరం, సంకపెల్లి నర్సింహారెడ్డి 1.20 ఎకరాల చొప్పున సాగు చేశారు.

రైతుల వరి వంగడంపై అనుమానం రావడంతో విత్తనం సరఫరా చేసిన ఎరువుల దుకాణం యజమానికి సమాచారం ఇస్తే కంపెనీకి సమాచారం ఇచ్చామని రేపు.. మాపు అంటూ జరుపుతున్నట్లు బాధిత రైతులు తెలిపారు. మండల కేంద్రంలోని ఓ ఎరువుల దుకాణం నుంచి ఓ కంపెనీకి చెందిన జై శ్రీరాం గోల్డ్ లాట్ నెంబరు 2418924 వరి విత్తనాలు 10 కేజీలకు రూ.900 చొప్పున సుమారు 50 మంది రైతులు ఖరీఫ్ సాగును ప్రారంభించినట్లు తెలిపారు. ఒక ఎకరం సాగుకు సుమా రు రూ.20 వేలు అప్పుతెచ్చి సాగు చేస్తే తీరా చేతికి అందే సమయంలో వరి ఎన్నులో ఆశించిన మేరకు ఉండకపోవడం, అన్నీ బెర్కీలు ఉండడంతో నకిలీ విత్తనాలతో నట్టేటా మునిగి తీరని నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నకిలీ విత్తనాలు సరఫరా చేసిన కంపెనీపై కఠిన చర్యలు తీసుకొని బాధిత రైతులకు నష్టపరిహారం అందేలా కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

మానుకోటలో 21న బీఆర్‌ఎస్ మహాధర్నా

- హాజరు కానున్న మాజీ మంత్రి కేటీఆర్
- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



సమావేశంలో మాట్లాడుతున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మహబూబాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని, లగచర్ల ఘటనలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయంపై మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 21న బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నాను నిర్వహించనున్నట్లు రాష్ట్ర మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్. రెడ్యానాయక్ తెలిపారు. మహబూబాబాద్ పీఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం బీఆర్‌ఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డీఎస్. రెడ్యానాయక్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కిచ్చిన హామిలను అమలు చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించా లనే డిమాండ్‌తో ఈనెల 21న మానుకోట పట్టణంలో జరుపతలపెట్టిన మహా ధర్నాకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరవుతున్నా రని తెలిపారు. బీఆర్‌ఎస్ శ్రేణులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, జడ్పీ మాజీ చైర్ పర్సన్ ఆంగోతు బిందు, మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వాసుదేవరెడ్డి, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి,గుడిపుడి నవీన్‌రావు, బాలాజీనాయక్, బానోత్ రవికుమార్, కుడితి మహేందర్‌రెడ్డి, గుగులోతు రవినాయక్, పిచ్చిరెడ్డి, రామరాజు యాకన్న పాల్గొన్నారు.



కోర్టు విధులను బహిష్కరించి ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

జడ్జిని బదిలీ చేయాలంటూ న్యాయవాదుల ఆందోళన

మహబూబాబాద్ రూరల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) :తొర్రూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరితను బదిలీ చేయాలంటూ మహబూబాబాద్ జిల్లా కోర్టు న్యాయవాదులు సోమవారం విధులను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కీసర పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా తొర్రూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న మట్ట సరిత న్యాయవాదుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు.

ఈ విషయంపై హైకోర్టులో ఫిర్యాదు చేయడంతో మరింత ఇబ్బందులకు గురిచేస్తు న్నారన్నారు. వారికి సంఘీ భావంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఉప్పలయ్య, ప్రభాకర్‌రెడ్డి, మామిడాల సత్యనారాయణ, పుల్లూరు కృష్ణ, దాసరి నాగేశ్వర్‌రావు, కాలేరు శ్రీనివాస్, రామ కృష్ణ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

20, 21 తేదీల్లో కేంద్ర మంత్రి పర్యటన



జయింతి బాయి

భూపాలపల్లి కలెక్టరేట్, నవంబరు18 (ఆంధ్రజ్యో తి): కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజాపంపిణీ శాఖ మంత్రి నిముబెన్ జయంతి బాయి బంభానియా ఈనెల 20, 21 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నారు. 20న జిల్లాకు చేరుకొని గణపురం మండలం చెల్పూర్‌లో ఏర్పాటుచేసిన మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శిస్తారు. వైద్య, శిశు సంక్షేమ, వ్యవసాయ, ఉద్యాన, మత్స్యశాఖలు, పోషణ్ అభియాన్ స్టాల్స్‌ను పరిశీలిస్తారు. రైతు వేదికలో ఏర్పాటు చేసే బహిరంగసభలో పాల్గొంటారు. సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశమై నీతి ఆయోగ్ వెనుకబడిన జిల్లా అభివృద్ధి ఇండికేటర్‌పై సమీక్షిస్తారు. రాత్రి మంజూర్‌నగర్ లోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో బస చేస్తారు. 21న రేగొండ మండలంలో పర్యటిస్తారు. రూపురెడ్డిపల్లిలో రైతులతో సమావేశ మవుతారు. అనంతరం అక్కడి నుంచి రేగొండ మండల కేంద్రం చేరుకొని పీహెచ్‌సీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్లను సందర్శించనున్నారు. రేగొండ పర్యటన అనంతరం మంజూర్ నగర్‌లోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌ను చేరుకొని భోజనం చేసి హైదారాబాద్‌కు బయల్దేరుతారు.

పుట్ట మధుకు భద్రత కల్పించాలి

ప్రభుత్వానికి బీఆర్‌ఎస్ నేతల డిమాండ్



కాటారంలో విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేతలు

కాటారం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు ప్రాణాపాయం ఉందని, ప్రభుత్వం ఆయనకు భద్రత కల్పించాలని బీఆర్‌ఎస్ నేతలు డిమాండ్ చేశారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యువజన విభాగం మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, యువజన నాయకుడు జక్కు శ్రావణ్ మాట్లాడారు. పుట్ట మధు హత్యకు కుట్ర జరిగిందని బీజేపీ నాయ కుడు చల్లా నారాయణరెడ్డి సోషల్ మీడియాలో చెప్పిన అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. నిత్యం అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న పుట్ట మధును అంతమొందిస్తే రాజకీయంగా అడ్డు ఉండదని మంత్రి శ్రీధర్‌బాబు భావించినట్టు నారాయణరెడ్డి చెప్పిన మాటలనుబట్టి అర్థమవుతోందని అన్నారు. పుట్ట మధుకు ప్రభుత్వం తొలగించిన గన్‌మెన్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు మండల లక్ష్మారెడ్డి, గాలి సడువలి, టౌన్ అధ్యక్షుడు ఉప్పు సంతోష్, నాయకులు నరివెద్ది శ్రీనివాస్, వంగల రాజేంద్రాచారి, రామిళ్ల రాజు, జాగరి మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

పోలీసులకు ఫిర్యాదు

పుట్ట మధు హత్యకు మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబు కుట్ర పన్నారని బీజేపీ నేత చల్లా నారాయణరెడ్డి సోషల్‌మీడియాలో చేసిన వ్యాఖ్యలపై సమగ్ర విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, యూత్ జిల్లా నేత జక్కు శ్రావణ్ తెలిపారు.

నిజనిజాలను నిగ్గు తేల్చాలి

మహాముత్తారం (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హత్యకు కుట్ర చేశారనే ఆరోపణల్లోని నిజనిజాలను నిగ్గు తేల్చాలని మహాముత్తారం మాజీ జడ్పీటీసీ మందల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులతో కలసి ఆయన విలేకరులతో మాట్లాడారు. 2009లో శ్రీధర్‌బాబు ప్రభుత్వ విప్‌గా ఉన్న సమయంలో పుట్ట మధును హత్య చేయాలని తనను ప్రోత్సహించారని కాటారం మండలానికి చెందిన బీజేపీ నాయకుడు చల్లా నారాయణరెడ్డి ఆరోపణలు చేయడంలో ఎంత వరకు నిజముందో తేల్చాలన్నారు. దీనిపై లేనిపక్షంలో నారాయణరెడ్డి చేసిన ఆరోపణలు నిజమని ప్రజలు నమ్ముతారని అన్నారు. పుట్ట మధు మాజీ ఎమ్మెల్యే, జడ్పీ మాజీ చైర్మన్ అయినప్పటికీ గన్‌మెన్లను తొలగించడం దారుణమన్నారు. బీసీ నాయకుడైన మధుకు ఎలాంటి హాని జరిగినా మంత్రి శ్రీధర్‌బాబు బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. నారాయణరెడ్డి ఆరోపణలపై కేసు నమోదు చేసి వెంటనే విచారణ జరపాలని కోరారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ మెండా వెంకటస్వామి, బీఆర్‌ఎస్ నాయకులు రూపానాయక్, శ్రీపతి సురేష్, బోడ బాలాజీ, జగపతినాయక్, ధరమ్‌సింగ్, జైపాల్‌నాయక్, రాంబాపు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
మక్కలు (బిల్టీ రకం)	2425	2080
పల్లికాయ (సూక)	6000	4000
పల్లికాయ (పచ్చిది)	-	-
కందులు	-	-
పెసళ్లు	5289	5250
పత్తి	6750	5800
కొత్తపతి	-	-
పసుపు (కాడి)	-	-
తేజ మిర్చి	12000	9000
తేజ మిర్చి కొత్తది	14000	13000
తేజ ఏసీ	15500	14000
వండర్‌హాట్ ఏసీ	15000	11000
యూఎస్341ఏసీ	14000	11000
దేశీ ఏసీ	-	-
సింగిల్‌పట్టి ఏసీ	-	-
తాలు మిర్చి	7000	3000

- వరంగల్ వ్యవసాయం

పొదుపుతో ప్రగతి.. జాతీయస్థాయి కీర్తి

స్వయం ఉపాధిలో రాణిస్తున్న మహిళలు

జాతీయ స్థాయిలో మొదటి స్థానం దక్కించుకున్న ఎల్కతుర్తి సమాఖ్య

ఆదర్శం


విజయానందంలో ఎల్కతుర్తి సమాఖ్య సభ్యులు

ఎల్కతుర్తి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : నెలనెల పొదుపుతో పాటు బ్యాంకులు ఇచ్చిన రుణా టలను తీసుకుని వాటిని సద్వినియోగం చేసుకున్న ఎల్కతుర్తి మండల సమాఖ్య సభ్యు లు ఆర్థిక ప్రగతి, స్వావలంబన సాధించడంతో పాటు జాతీయస్థాయిలోనే ఓ గుర్తింపు తెచ్చుకు న్నారు. ఇతర మహిళా స్వయం సహాయక సం ఘాలకు ఆదర్శంగా నిలిచారు. ఎల్కతుర్తి మండ ల సమాఖ్య పరిధిలో 942 గ్రామైక్య సంఘాలు న్నాయి. ఒక్కో సంఘంలో 10 నుంచి 15 మంది సభ్యులు ఉన్నారు. మండల వ్యాప్తంగా 10,422 మంది సభ్యులు ఈ సంఘాల్లో కొనసాగుతున్నా రు. ప్రతీ నెల పొదుపులతో పాటు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని అనేక కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకున్నారు. పాఠశాలలకు యూనిఫామ్‌లు, దుస్తుల వ్యాపారం, కూరగాయల పంటల సాగు, పిండి వంటల తయారీ కేంద్రాలు, పేపర్ ప్లేట్ల తయారీ, పిండి గిర్నీలు, కిరాణా షాపులు ఏర్పా టు చేసుకుని వాటిని మార్కెటింగ్ చేస్తూ లబ్ధి పొందుతున్నారు. వీటితో పాటు ప్రభుత్వం ఏర్పా టు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వ హిస్తూ స్వయం సమృద్ధి సాధిస్తున్నారు. మండ ల సమాఖ్య అధ్వర్యంలో రూ.7.70లక్షలతో వ్యవ సాయ పరికరాలను కొనుగోలు చేసి వాటిని కిరా యికి ఇస్తూ లాభాలు ఆర్జిస్తూ ఔరా అనిపిస్తు న్నారు. ఎల్కతుర్తి మండల పరిధిలోని మహిళ స్వయం సహాయక సంఘాలు క్రమ శిక్షణకు మారుపేరుగా నిలిచాయి. క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించుకోవడం, అధికారుల సూచనలు పాటించడం, రుణాల తిరిగి చెల్లింపు ల్లో వంద శాతం వృద్ధి, క్రమం తప్పకుండా పొదుపు చేసుకోవడం, రికార్డులను నమోదు ప్రక్రియ, ఆర్థిక లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించడం ఈసమాఖ్య విజయానికి కారణా లుగా చెబుతున్నారు.

ఉత్తమ సమాఖ్యగా జాతీయ స్థాయికి..

ఉత్తమ పనితీరు కలిగిన ఎల్కతుర్తి మండల ఎస్‌హెచ్‌జీ (మండల మహిళ సమాఖ్య) జాతీ య స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. దేశ వ్యాప్తంగా ఉత్తమ పనితీరు కనబరిచిన ఎస్ హెచ్‌జీల నుంచి ఏపీ మాస్ (ఆంధ్ర ప్రదేశ్ మహిళ అభివృద్ధి సంస్థ), ఎస్‌బీఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా), ఇతర ఏజెన్సీల మద్దతుతో దేశ వ్యా ప్తంగా గత ఆగస్టులో మొదటి విడ త, సెప్టెంబరు 9న రెండవ విడత లో ఎస్‌హెచ్‌జీ (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్) ఫెడరేషన్ల నుంచి 200 నామినేషన్లను స్వీకరించింది. ఇందు లో ఎల్కతుర్తి ఎస్‌హెచ్‌జీ - 2024 కు దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఎంపికైంది. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి సారిగా ఎల్కతుర్తి ఎస్‌హెచ్‌జీ ఎంపిక కావడం విశేషం.


పిండి వంటలు తయారు చేసిన గ్రామ సంఘం


జీల్లులలో పెరటి కోళ్ల మదర్ యూనిట్

సమష్టి కృషితోనే జాతీయ స్థాయి గుర్తింపు

రవిందర్, ఏపీఎం



స్వశక్తి సంఘాలు, వీవోలు, సీసీలు, ఐకేపీ సిబ్బం ది సమష్టి కృషితోనే ఎల్కతుర్తి ఎస్‌హెచ్‌జీకి జాతీ య స్థాయిలో గుర్తింపు వచ్చింది. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి శక్తి వంచన లేకుండా కుటీ ర పరిశ్రమలు నడిపించి లబ్ధిపొందుతున్నారు. ఉన్నతాధికారుల సూచనలతో మండల సమాఖ్య సభ్యులకు సూచనలు, సలహాలు ఇస్తూ వారిని ముందుకు తీసుకెళ్లడం జరుగుతోంది. ఎల్కతుర్తి ఎస్‌హెచ్‌జీకి జాతీయ స్థాయిలో అవార్డు దక్కిం చుకోవడం గర్వకారణంగా ఉంది.

ఐదేళ్లలో పొందిన రుణాలు, గడించిన లాభాలు

ఏడాది	సంఘాలు	పొందిన రుణాలు	లాభాలు
2020-21	806	రూ. 23.57కోట్లు	రూ. 12.08కోట్లు
2021-22	524	రూ. 30.56కోట్లు	రూ. 8.81కోట్లు
2022-23	430	రూ. 36.17కోట్లు	రూ. 5.41కోట్లు
2023-24	489	రూ. 36.77కోట్లు	రూ. 7.27కోట్లు
2024-25	203	రూ. 28.33కోట్లు	రూ.4.64లక్షలు

22న అవార్డు అందుకోనున్న అధ్యక్షురాలు స్వర్ణలత



ఏపీ మాస్, ఎస్‌బీఐలతో పాటు మరిన్ని ఏజెన్సీలు ఎల్కతుర్తి ఎస్‌హెచ్‌జీని జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక చేయగా ఈ నెల 22న హైదరాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి సదస్సులో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆర్. స్వర్ణలత అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా స్వర్ణలత 'ఆంధ్రజ్యోతి'తో తమ ఆనందాన్ని పంచుకున్నారు. మండల పరిధిలోని 10,422 మంది సభ్యులు క్రమ శిక్షణ, సమైఖ్య లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించడం, అధికారుల సూచనల మేరకు పనిచేయడంతో జాతీయ స్థాయి అవార్డు ఎంపికయ్యామన్నారు. ఈ అవార్డు తమలో మరింత ఉత్సాహం నింపిందని, ఇదే స్ఫూర్తితో మరింతగా శ్రమించి ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.

ఎస్‌హెచ్‌జీ సభ్యులకు బీమా ధీమా

- రూ.10లక్షల మేరకు వర్తింపు
- మరణించిన సభ్యురాలి రుణం మాఫీ
- బకాయిలు మినహాయించి మిగతా సొమ్ము చెల్లింపు
- ఉమ్మడి జిల్లాలో 10 లక్షల మంది సభ్యులకు లబ్ధి
- మృతిచెందిన సభ్యుల కుటుంబాలకు నేడు చెక్కులు అందించనున్న సీఎం



హనుమకొండ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు ఆపన్న హస్తం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. సంఘ సభ్యురాలిగా ఉండి రుణ తీసుకున్న మహిళ ఏదైనా కారణంతో చనిపోతే ఆ రుణం మొత్తం మాఫీ అయ్యేలా వారి పేరిట బీమా చేయాలని నిర్ణయించింది. వారిపై భారం పడకుండా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించేందుకు ఇప్పటికే రూ.50.41 కోట్లు మంజూరు చేసింది. అంతేగాక ఈ బీమా ప్రయోజనాలను ఈ ఏడాది మార్చి 14నుంచే వినియోగించుకునే వెలుసుబాటు కల్పించింది. బ్యాంకు లింకేజీ రుణాలతో పాటు స్త్రీనిధి రుణాలకు కూడా రుణ బీమా వర్తించనుంది. క్షేత్రస్థాయిలో బీమా క్లెయిమ్ చేసే విధానంపై ఇప్పటికే సెర్ప్, మెప్మా సిబ్బందికి మార్గదర్శకాలు జారీ అయ్యాయి. ఈ పథకం వచ్చే నెల నుంచి అమలులోకి తీసుకువచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. బీమా పథకం గురించి మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం చేపట్టేందుకు డీఆర్‌డీఏ ఏర్పాట్లు చేస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తూ వారిని అన్ని రంగాల్లో చైతన్య పరిచేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. ఇందులో భాగంగా వారిని మరింతగా ఆదుకునేందుకు తాజాగా సురక్ష బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. సభ్యురాలు ఎవరైనా మరణిస్తే వారు కట్టాల్సిన బకాయిలను బీమా సొమ్ము నుంచి మినహాయించుకొని మిగతా డబ్బు కుటుంబానికి చెల్లిస్తారు.

ఈ ఏడాది మార్చి నుంచి ఈ పథకాన్ని వర్తింపజేయనున్న దృష్ట్యా అప్పటి నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎందరు స్వయం సహాయక సంఘ సభ్యులు మృతి చెందారో వారి వివరాలు సేకించారు. మంగళవారం జరిగే ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి స్వయం సహాయక సం ఘాల సభ్యులతో ఇష్టాగోష్ఠి నిర్వహించడంతో పాటు సురక్ష బీమా పథకం కింద గత మార్చి నెల నుంచి ఇప్పటి వరకు మృతి చెం దిన సభ్యుల కుటుంబాలకు బీమా చెక్కు లను అందజేయనున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1.26 లక్షల స్వయం సహాయక సంఘాలు ఉండగా వీటిలో 10 లక్షల మందికి పైగా సభ్యులు ఉన్నారు. రూ.800 కోట్ల మేరకు రుణలావా దేవీలు నడుస్తున్నాయి. ఇక సభ్యురాలు ఎవరైనా ప్రమాదంలో మృతి చెందితే ఆమె రూ.10లక్షలు, సాధారణ మరణానికి అయితే రూ.2లక్షల బీమా వర్తిసుతంది.

బీమా సొమ్ము కోసం ఇలా...

సభ్యురాలు చనిపోతే ఆ సమాచారం గ్రామం, పట్టణాల్లోని ఐకేపీ, మెప్మా సిబ్బందికి తెలియజేయాలి. సభ్యురాలి వివరాలు ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తారు. ఆ వివరాలు స్త్రీనిధి సహాయ మేనేజర్‌కు, ఇక్కడి నుంచి జనరల్ మేనేజర్‌కు వెళ్తాయి. మరణ ధ్రువీకరణ పత్రం, సంఘం సభ్యురాలి వివరాలు సరిగా ఉన్నాయో ? లేదో ? జీఎం పరిశీలించి బీమా సొమ్ము మంజూరు చేస్తారు. ఇప్పటికే ఐకేపీ సిబ్బందికి దీనిపై శిక్షణ ఇచ్చారు.

ఉమ్మడి జిల్లాలో మహిళా శక్తి భవనాలు

రూ.25కోట్లతో నిర్మాణం

నేడు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్న సీఎం

హనుమకొండ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం వరంగల్ పర్యటన సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలో నిర్మించనున్న 22 ఇందిరా మహిళా శక్తి సంఘాలకు శంకుస్థాపన చేయనున్నారు. జిల్లాకు ఒకటి చొప్పున వీటిని నిర్మిస్తారు. ప్రస్తుతం పది జిల్లాలో ఇందిరా మహిళా శక్తి భవనాలు ఉన్నాయి. మిగిలిన 22 జిల్లాలకు సంబంధించి హనుమకొండ ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కాలేజీలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల మేళా వేదికగా వర్చువల్‌గా వీటికి శంకుస్థాపన చేస్తారు. వీటిలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి ఐదు ఉన్నాయి. హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఒక్కొక్కటి చొప్పున వీటిని నిర్మించనున్నారు. వరంగల్ జిల్లాలో జిల్లా మహిళా సమాఖ్యకు సొంత భవనం ఉన్నది. ఒక్కో భవనాన్ని రూ.5కోట్లతో నిర్మిస్తారు. మొత్తం రూ.25కోట్లతో ఈ భవనాల నిర్మాణం జరుగుతుంది. జిల్లా మహిళా సమాఖ్య కోసం ప్రధాన కార్యాలయం, శిక్షణ కేంద్రం, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మార్కెటింగ్, కామన్ వర్క్‌షెడ్ తదితర అవసరాలకు అనువుగా ఈ ఇందిరా మహిళా శక్తి భవన్‌లను నిర్మిస్తారు. హనుమకొండ జిల్లాకు సంబంధించి హసనప్‌పర్తిలోని సంస్కృతి విహార్ ప్రాంగణంలోనే ఈ ఇందిర మహిళా శక్తి భవన్‌ను నిర్మిస్తారు. ఇందుకోసం ఎకరం స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది.

ఏడాదిలోనే హామీలను నెరవేరుస్తున్నాం

హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ నగర అభివృద్ధి : మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి కొండా సురేఖ

హనుమకొండ సిటీ/వడ్డెపల్లి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో వరంగల్ నగర అభివృద్ధికి ఇచ్చిన హామీలను ఏడాదిలోనే నెరవేరుస్తున్నామని, బీఆర్‌ఎస్ మాటలతో పదేళ్ల వెళ్లదీస్తే.. తాము అభివృద్ధి చేసి చూపుతున్నామ ని మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురే ఖ వెల్లడించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న విజయోత్సవ సభ ఏర్పాట్లను పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రె డ్డితో కలిసి వారు పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. తొలుత శ్రీధర్‌బాబు మట్లాడుతూ రాష్ట్ర ఏర్పడ్డాక అనేక సమస్యలు పరిష్కారానికి నోచు కోలేదని, పదేళ్ల బీఆర్‌ఎస్ పాలన నిర్లక్ష్యం, స్వార్థపూరిత పాలన లో రాష్ట్రం అప్పులమయమైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సమస్యల పరిష్కారాన్ని సవాల్‌గా తీసుకుని.. ప్రజలకు ఇచ్చిన ప్రతీ మాటను నిలబెట్టుకుంటున్నామన్నారు. సంవత్స రంలోగా టనే వరంగల్ నగరానికి ఇచ్చిన హామీ లను కార్యరూపంలోకి తీసుకొచ్చామని చెప్పారు. మామునూరు ఎయిర్‌పోర్టు, మాస్టర్‌ప్లాన్ ఆమో దం, అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ తదితర పనులతో వరంగల్‌ను హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నా రు. మంత్రి సురేఖ మాట్లాడుతూ తమది చేతల ప్రభుత్వమని, రాష్ట్రం అప్పుల ఊబిలోకి పోయినా ప్రజలకు ఇచ్చిన మాటే శాసనంగా భావించి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పరిపాలిస్తున్నామ న్నారు. మైకుల ముందు ఊదరగొట్టిన బీఆర్‌ఎస్ నాయకులకు ఇప్పుడు చెమటలు పడుతున్నాయ ని దుయ్యబట్టారు. చరిత్రలో నిలిచేలా సభను నిర్వహించనున్నట్లు మంత్రి సురేఖ పేర్కొన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాటా డుతూ.. ముఖ్యమంత్రికి వరంగల్ నగరం రుణప డి ఉంటుందని అన్నారు. నగరాభివృద్ధికి వేలకోట్ల నిధులు కేటాయించారని, అడిగిన వెంటనే మంజూరు చేశారన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండు సుధారాణి, టీపీసీసీ నాయకుడు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఈవీ శ్రీనివాస్, డాక్టర్ పులి అనిల్ కుమార్, మీసాల ప్రకాశ్, మండల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హన్మంతరావు పలువురు జిల్లా నాయకులతో కలిసి సభాస్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. ఇందిరాగాంధీ నిరుపేద ప్రజలకు కేటాయించిన భూములను సైతం బీఆర్‌ఎస్ నాయకులు లాగే సుకున్నారని ఆరోపించారు.

బీఆర్‌ఎస్ ఇక మూట ముల్లె సర్దేసుకోవాల్సిదే అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌దే విజయమన్నా రు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలన స్వార్థ పూరితమైందన్నారు. జనాభా ప్రాతిపదికన కేం ద్రంలో పదవుల కేటాయింపు జరగలేదన్నారు.

అభివృద్ధి.. పట్టాలెక్కుతోంది!

(3వ పేజీ తరువాయి)

అమల్లోకి తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది.

ఎయిర్‌పోర్టుకు తొలగిన అడ్డంకులు

వరంగల్ ఎయిర్‌పోర్టుకు ప్రధాన అడ్డంకిగా ఉన్న భూసేకరణ సమస్యకు ప్రభుత్వం తెర దించింది. వరంగల్ ఎయిన్‌పోర్టుకు 253 ఎకరాల భూసేకరణకు రూ.205కోట్లు కేటాయిస్తూ ఆదివా రం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఎయిర్‌పో ర్టు నిర్మాణంలో కీలక ముందడుగుగా భావిస్తు న్నారు. అలాగే హైదరాబాద్ విమానాశ్రయాన్ని నిర్వహిస్తున్న జీఎంఆర్ సంస్థతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఒప్పందం మేరకు 150కి.మీ పరిధిలో 2038 వరకు మరో వాణిజ్య విమానాశ్రయం ఉం డకూడదనే నిబంధన ఉంది. ఈ నిబంధన ప్రకా రం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మామునూరు 145కిలో మీటర్ల లోపే ఉంది. ఈ నిబంధనల సడలింపుపై ప్రభుత్వం అభ్యర్థన మేరకు జీఎం ఆర్ నుంచి సానుకూలంగా స్పందించి ఎన్‌వోసీ కూడా ఇచ్చింది. దీంతో వరంగల్ ఎయిర్ పోర్టుకు దశాబ్దకాలంకు పైగా 150కి.మీ నిబంధనతో పాటు భూసేకరణే ప్రధాన అడ్డంకిగా ఉండేది. అయితే ఈ రెండు అడ్డంకులు తొలగటతో వరం గల్ ఎయిర్‌పోర్టు నిర్మాణంపై ఓరుగల్లు వాసుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

వస్త్రనగరికి మంచి రోజులు

కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కును 1,350 ఎకరాల విస్తరణలో గత ప్రభుత్వం నిర్మాణం చేసింది. రూ.567కోట్లతో టెక్స్‌టైల్ పార్కులో టీఎస్‌ఐఐ ద్వారా రహదారులు, ఇతర మౌళిక వసతులు కల్పించారు. అయితే వరంగల్‌కు మరో వస్త్రనగరిగా అభివృద్ధి జరుగుతుందని భావించిన ప్పటికి ఆశించిన స్థాయిలో పెట్టుబడులు రాలేదు. కేవలం కైటెక్స్, గణేషా ఎకోపెట్, ఎకోటెక్, కొరియాకు చెందిన యంగ్‌వన్ కంపెనీలు మాత్రమే పరిశ్రమలు స్థాపించాయి. అయితే వీటిలో స్థానికులకు పెద్దగా ఉపాధి అవకాశాలు రాలేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం రేవంత్‌రెడ్డి టెక్స్‌టైల్ పార్కును సందర్శించి సమస్యలు తెలుసుకున్నా రు. మొదటి భూ నిర్వాసితులకు ఇంటి స్థలాలను కేటాయించారు. ఇటీవల 836మందికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున మంజూరు చేశారు. తాజాగా ఆదివారం మెగా టెక్స్‌టైల్ పార్కులో అభివృద్ధి పనులకు రూ. 160.99కోట్లు మంజూరు చేస్తు ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీంతో పాటు ఆగస్టు 12వ తేదీన దక్షిణ కొరియాలో ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో పెట్టుబడులకు అక్కడి కంపెనీలతో జరిపిన చర్చలు ఫలించాయి. దీంతో త్వరలోనే భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉండటంతో స్థానికులు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

మరిన్ని అభివృద్ధి అడుగులు..

వరంగల్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోంది. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పట్టుబట్టి అండర్ గ్రౌండ్ డ్రైయినేజీని సాధించారు. అలాగే వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్ భవన నిర్మాణానికి రూ.32.50కోట్లు విడుదల చేస్తూ జీవో విడుదల చేసింది. కాళోజీ కళాక్షేత్రానికి రూ.92కోట్లు ఖర్చు కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.45కోట్లు, భద్రకాళి మాడవీధులకు రూ.30కోట్లు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీకి రూ.22.50కోట్ల నిధులు కేటాయించారు. వరంగల్ నగర అభివృద్ధికి సుమారు రూ.6వేల కోట్లకు పైగా నిధులు కేటాయించారు.

ఐటీ అభివృద్ధి దృష్టి పెట్టండి సారూ..

వరంగల్‌ను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేస్తామని గత ప్రభుత్వం హడవుడి చేసింది. మడికొండలో శివారుల్లో 27 ఎకరాల్లో ఐటీ పార్కును 2016లో అభివృద్ధి చేశారు. బెంగుళూరు, మైసూరు తరహాలో వరంగల్‌లో ఐటీని అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చారు. అయితే ఆశించిన స్థాయిలో కంపెనీలు వరంగల్‌కు రాలేదు. దీంతో వచ్చిన కంపెనీల్లో కొన్ని సౌకర్యాలు లేవంటూ హైదరాబాద్‌కు తరలిపోయాయి. దీంతో ఐటీ ఉద్యోగాల కోసం వరంగల్ యువత హైదరాబాద్, బెంగుళూరు లాంటి నగరాలకు వెళ్లాల్సి వస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డి చొరవ చూపితే వరంగల్‌కు ఐటి కంపెనీలు వచ్చే అవకాశం ఉంది. హైదరాబాద్-వరంగల్ రహదారిని ఇండస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి చేసే అవకాశం ఉంది. ఆ దిశగా సీఎం చొరవ తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

భద్రకాళి ఆలయాన్ని పట్టించుకోండి..

వరంగల్‌లోని చారిత్రక ఆలయాల్లో ఒకటైన భద్రకాళి ఆలయ అభివృద్ధి సంబంధించి కూడా పట్టించుకోవాలని భక్తులు కోరుతున్నారు. విజయవాడ దుర్గాదేవి తరహాలోనే తెలంగాణలో భద్రకాళిని భక్తులు కొలుస్తుంటారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలొస్తుంటారు. అలాగే యాదగిరిగుట్ట, వేములవాడ, కొండగట్టు ఆలయాల అభివృద్ధికి నిధులిచ్చినట్టుగానే భద్రకాళి దేవస్థానం అభివృద్ధికి కూడా రూ.100కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించాలని భక్తులు కోరుతున్నారు.


హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్టాళ్లు

ప్రజలకు ఏంచేశారో సీఎం సమాధానం చెప్పాలి

- బూటకపు హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచారు
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

బాలసముద్రం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలకు ఏం చేశారో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని, మహిళలు, విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయో సమాధానం చెప్పాలని బీఆర్‌ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో సోమవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ తదితరులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి అబద్ధపు వాగ్దానాలు చేసి గెలిచారని, మహిళలకు రూ.2,500 సాయం, కల్యాణలక్ష్మిలో తులం బంగారం, స్కూటీలు ఇస్తానని ఇవ్వకుండా.. వరంగల్‌లో ప్రజాపాలన పేరుతో విజయోత్సవ సభ పెడుతున్నావని విమర్శించారు. జిల్లాకో మహిళా సంఘం భవనం నిర్మిస్తామంటున్నది ప్రభుత్వ నిధులతో కాదని, స్వయం సహాయక బృందం కొనుగోలు చేసిన భూముల్లోనేనని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణవాదులపై తుపాకులు ఎక్కుపెట్టిన వారు కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభిస్తే కాళోజీ ఆత్మ ఘోషిస్తుందన్నారు. 95 శాతం పనులు తమ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో పూర్తి చేసినవేనని, దీని నిర్మాణం కోసం రూ.75కోట్లు ఖర్చు చేశామన్నారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్కవర్గం సంతోషంగా లేరన్నారు. ఏడాది గడవకముందే 600 మంది రైతులు, 87 మంది ఆటోడ్రైవర్లు, 26 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. పురుగుల అన్నం, విషాహారం తిని వందల మంది విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారని, 350పైగా విద్యార్థులు మరణించారని తెలిపారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీఆర్ చొరవతో వస్త్రపరిశ్రమ ఏర్పాటుకు 1,350 ఎకరాల భూసేక రణ చేశారని తెలిపారు. తమ హయాంలోనే టెక్స్‌టైల్ పార్కులో పలు కంపెనీలు ఏర్పాటయ్యా యని, ఇప్పుడు నూతనంగా ఏర్పాటైన కంపెనీల ను ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ యేడాది పాలన సందర్భంగా సభకు రైతులు వచ్చే పరిస్థితి లేదు కనుకే మహిళలతో సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. 42 లక్షలమంది రైతులలో 40శాతం మందికే రుణమాఫీ జరిగింద న్నారు. తెలంగాణ సంపదను హెలికాప్టర్లు వేసుకొనిపోయి రాహుల్‌గాంధీకి దోచిపె డుతున్నారని ఆరోపించారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వ రంతోనే వ్యవసాయ రంగానికి ఒక గుర్తింపు వచ్చిందని, సంక్షోభంలో ఉన్న విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య మాట్లాడు తూ సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీలకు చేసింది గుండు సున్న అని అన్నారు. కడియం శ్రీహరి కులగణన లో ఏ కులం రాసిస్తాడో చూడాలన్నారు. మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. లగచర్ల లో లంబాడీలను తుపాకులతో బెదిరిస్తే భయపడరని అన్నారు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ.. వరంగల్ ఎంజీఎంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. చేనేత బీమా గురించి, వరంగల్ బస్టాండ్ నిర్మాణం గురించి అడగలేని చేతకాని మంత్రి వరంగల్‌లో ఉన్నారని విమర్శించారు. ఈ సమావేశంలో 'కుడా' మాజీ చైర్మన్లు సుందర్‌రాజ్‌యాదవ్, మర్రి యాదవరెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మేడిపెల్లి శోభన్‌బాబు, నయీముద్దీన్ బీఆర్‌ఎస్ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న నేపథ్యంలో మంగళవారం హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ప్రజాపాలన విజయోత్సవ సభను నిర్వహిస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. వరంగల్ సెంట్‌మెంట్‌ను కొనసాగిస్తున్నారని, ఆయన టీపీసీసీ అధ్యక్షుడిగా రైతు డిక్లరేషన్ సభ నిర్వహించిన మైదానంలోనే ఈ సభను నిర్వహిస్తున్నారన్న చర్చ జరుగుతోంది. రాష్ట్రంలోనే నిర్వహిస్తున్న తొలి సభలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న తీరు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాల ప్రగతిని వివరించనున్నారు. సుమారు రెండున్నర గంటలు వరంగల్‌లో సీఎం పర్యటన కొనసాగనుండగా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ పోలీసు బందోబస్తుతో ఏర్పాటు చేయడంతోపాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సభలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు.

పర్యటన జరగనుందిలా..

మంగళవారం మధ్యాహ్నం 2.30గంటలకు హయగ్రీవచారి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకోనున్న సీఎం 3గంటలకు కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం కళాక్షేత్రాన్ని పరిశీలించి, కవులు, కళాకారులతో ముచ్చటిస్తారు. అనంతరం మ.3.10గంటలకు కాళోజీ కళాక్షేత్రం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి మ.3.20కి ఆర్ట్స్ కాలేజీకి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 3.20గంటల నుంచి 3.50గంటల వరకు ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళ శక్తి స్టాళ్లను పరిశీలించి, ఎస్‌హెచ్‌జీ, ఎంఎస్, జడ్‌ఎస్ మహిళ గ్రూపు సభ్యులతో మాట్లాడనున్నారు. మ.3.55 ఆర్ట్స్‌కాలేజీలో విజయోత్సవ సభ వేదికపైకి చేరుకోనున్నారు. సీఎస్ శాంతకుమారి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో సాయంత్రం 4గంటల నుంచి 4.20 వరకు మంత్రులు ప్రసంగించనున్నారు. సా.4.20గంటల నుంచి 4.30గంటల వరకు 22 మహిళ శక్తి భవనాలకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఎంజీఎంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్ జెండర్ క్లినిక్‌ను వర్చువల్‌గా ప్రారంభిచడంతో పాటు మహిళలకు బ్యాంకు లింకేజీ చెక్కులను పంపిణీ చేయనున్నారు. సా.4.30గంటల నుంచి 4.40గంటల వరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రసంగించనున్నారు. సా.4.40గంటల నుంచి సా.5గంటల వరకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తారు. సాయంత్రం 5గంటలకు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు.

రైతులు అధికారుల సూచనలు పాటించాలి

● వరికొయ్యలను దహనం చేయకుండా పొలాల్లోనే కలియదున్నాలి ● కాలిస్తే మిత్ర పురుగులు మాయం ● జిల్లా వ్యవసాయాధికారి విజయ నిర్మల

మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : వరికోతల తర్వాత మిగిలి పోయిన వరి కొయ్యలను కాల్చకుండా కలియ దున్నుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి విజయనిర్మల రైతులను కోరారు. జిల్లాలోని సీరోలు మండలంలోని మన్నెగూడెంలో కొంత మంది రైతులు వరి కొయ్యలను కాల్చుతుండగా రైతులను నివారించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరి కొయ్యలను కాల్చడం వల్ల పలు సమస్యలు తీవ్రతరమవుతాయని, మానవాళికి ఊపిరితిత్తుల సమస్యతో పాటు స్వచ్ఛమైన గాలి కూడ కలుషితమవుతుందని, నేషనల్ గ్రీన్ ట్రిబు నల్ -2015 ప్రకారం... ఏ ప్రాంతంలోనైన వ్యవసాయ అవశేషాలు కాల్చ వద్దని గుర్తు చేశారు. ఒక టన్ను వరి గడ్డి కాల్చడం వల్ల తేమలో ఉష్ణోగ్రత పెరిగి ప్రయోజనకర


రైతులకు సూచనలు చేస్తున్న డీఏవో తదితరులు

సూక్ష్మజీవులు మృతి చెందుతాయని, దాంతో 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల బాస్వరం, 2.5 కిలోల పోటాషియం. 1.2 కిలోల సల్ఫర్‌తోపాటు సేంద్రీయ కార్బన్స్ కోల్పోతుందని చెప్పారు. ఆ వరి కొయ్యలు 15నుంచి20 రోజుల్లోపు కుళ్లబెట్టి కలియ దున్నుకోవాలని, తర్వాత రబీసీజన్‌లో ఆరుతడి పంట లతో పాటు జీరో టిల్లింగ్ పద్దతిలో నేరుగా విత్తనాలు నాటుకోవచ్చని చెప్పారు. కలుపును నియంత్రిం చుకుం టూ భూమి లోని సారాన్ని తేమను కాపాడు కోవాలని సూచించారు. ఆమె వెంట జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి మరియన్న ఉన్నారు.

● తొర్రూరు (ఆంధ్రజ్యోతి) : రైతులు తాము పండించే పంటలు అధిక దిగుబడి పొందేందుకు వ్యవసాయాధికారుల సూచనల మేరకు భూమిని సారవంతం చేసుకోవాలని మండల వ్యవసా యాధికారి భాస్కర్ అన్నారు. సోమవారం మండల ంలోని వెలికట్టె గ్రామంలో రైతులకు వరికొయ్యలు కాలబెట్టడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ భూమిని కలియదున్నడం వల్ల వచ్చే లాభాలను రైతులకు వివరించారు. ఆర్గానిక్ కార్బన్ పడిపోతుందని, రైతులు భూమిలో ఒక బస్తా సూపర్ వేసి కలియదున్నితే సారవంతంగా ఉంటుందని తెలిపారు.

● ఇనుగుర్తి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) :వరి కోతల అనంతరం కొయ్యలను దహనం చేయడంవల్ల భూమిలోని మిత్రపురుగులు చనిపోయి నష్టం వాటిల్లుతుందని మండల వ్యవసాయాధికారి బి.మహేందర్ సూచిం చారు. మండలంలోని చిన్ననాగారంలో సోమవారం కోతలు పూర్తయిన వరి పొలాలను ఆయన సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట ఏఈవో భాస్కర్, కోమలత ఉన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు సాదుల శ్రీనివాస్

మహబూబాబాద్ టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశనుంచే వామపక్ష భావాజాలాన్ని పుణికిపుచ్చుకుని నాలుగు దశాబ్ధాలుగా నమ్మిన సిద్ధాంతం కోసం పాటుపడుతూ పేదల పక్షాన పోరాడుతున్న ఆదర్శ కమ్యూనిస్టు సాదుల శ్రీనివాస్ అని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు, మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం అన్నారు. మహబూ బాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సీపీఎం జిల్లా కార్యదర్శిగా తిరిగి మూడవ సారి ఎన్నికైన సాదుల శ్రీనివాస్‌ను మా అసోసియేషన్, వాకర్స్ ఆధ్వర్యంలో సోమ వారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సాదుల శ్రీనివాస్ ఎంతో మందికి స్పూర్తిదాయకమని, ఆయన మూడవసారి సీపీఎం జిల్లా కార్యదర్శిగా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నల్లు సుధాకర్‌రెడ్డి, పాలబిందెల మల్లయ్య, వడ్డెబో యిన శ్రీనివాస్, సుంకర వెంకటేశ్వర్లు, కాపరబోయిన


సాదుల శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

శ్రీనివాస్, రంగన్న, బాస్కర్, వేణు, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

శిష్యుడి కుటుంబానికి గురువు సాయం

మహబూబాబాద్ టౌన్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) :చిన్నతనంలో తన వద్ద విద్యాబుద్దులు నేర్చుకున్న శిష్యుడు ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబానికి గురువు చేయూతనందించారు. మహ బూబాబాద్ మునిసిపల్ పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన వల్లాల వీరభద్రి ఇటీవల కాలంలో మృతి చెందాడు. ఆయనకు విద్యాబుద్దులు నేర్పిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్‌నాయక్ అనంతారంలో శిష్యుడు వల్లాల వీరభద్రి కుటుంబానికి రూ.3 వేల విలువచేసే 50 కిలోల బియ్యాన్ని అందించారు. తనవద్ద విద్యాబుద్దులు నేర్చుకున్న వీరభద్రి మృతి చెందడంతో గురువు కిషన్‌నాయక్ కన్నీటిపర్యం తమయ్యారు. శిష్యుడి కుటుంబానికి చేయూతనందించిన ఉపాధ్యాయుడు కిషన్‌నా యక్‌ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఉప్పలయ్య ఉన్నారు.


వీరభద్రి కుటుంబసభ్యులకు బియ్యం అందజేస్తున్న గుగులోత్ కిషన్ నాయక్

కార్మికులకు జీవనభృతి ఇవ్వాలి

చిన్నగూడూరు, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12వేలు అందిస్తామన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని గుండంరాజుపల్లిలో సోమవారం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం కరపత్రం ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుకు కృషి చేయాలని, అందులో భాగంగానే వ్యవసాయ కూలీలకు రూ.12వేలు భృతిచెల్లించాలని అన్నారు. ఇతర కార్మికులకు నెలకు రూ.4వేల అసరా పించన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు నవంబరు 20 నుంచి డిసెంబరు 2 వరకు నిర్వహించే ఆందోళన కార్యక్రమాల్లో వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మహేందర్, వెంకటేశ్వర్లు, లింగయ్య, నారాయణ, జానీ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుల ముందస్తు అరెస్టు


టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అరెస్టై ఉన్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

నెహ్రూసెంటర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : లగచర్ల బాధితులను పరామర్శించేందుకు ఛలో లగచర్లకు పిలుపునివ్వడంతో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టైన వారిలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమానాయక్, జాతీయ కార్యదర్శి గుగులోతు హరినాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ లక్ష్మణ్‌నాయక్, జిల్లా అధ్యక్షులు బోడ రమేష్‌నాయక్, బానోత్ రాందాస్‌నాయక్, శ్రీనునాయక్, శివవర్మతో పాటు పలువురిని ముందస్తుగా అరెస్టు చేసి టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంతపూచీకత్తుపై పోలీసులు వారిని విడుదల చేశారు.

బెస్ట్ అవెలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలి


అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న బెస్ట్ అవెలబుల్ స్కీం నిధులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ మధు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి హరినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సదరు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలల్లో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమశాఖల సహాకారంతో బెస్ట్ అవెలబుల్ స్కీం కింద దళిత, గిరిజన పిల్లలు 25 వేల మంది చదువుకు ంటున్నారని తెలిపారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా చెల్లించకపోవడంతో రూ.175 కోట్ల పెండింగ్‌లు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. అనంతరం సదరు డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారికి అందజేశారు. కార్యక్రమంలో బానోత్ వెంకన్న, సూర్య ప్రకాష్, జ్యోతిబసు, మహేందర్, వీరేందర్, యాకన్న పాల్గొన్నారు.

ఆలస్యంగా.. చేప పిల్లల పంపిణీ

(3వ పేజీ తరువాయి)

2.82 లక్షల చేపపిల్లలను ఆరు సొసైటీల ద్వారా పోయనున్నారు.

పర్యవేక్షణ కరువు...

ఉచిత చేపపిల్లల పంపిణీకి సంబంధించి క్షేత్రస్థాయిలో రెండు కమిటీలు పనిచేస్తాయి. ఒక కమిటీ నాణ్యమైన సీడ్ కోసం కంపెనీలను ఎంపిక చేసేందుకు పనిచేస్తుండగా మరో కమిటీ క్షేత్రస్థాయిలో చెరువులు, కుంటల్లో చేపపిల్లలను వదిలివేసే సమయంలో నాణ్యతను పరిశీలిస్తుంది. కానీ జిల్లాలో ఈ రెండు కమిటీల నిర్లక్ష్యం వల్ల నాసిరకమైన చేపపిల్లలు వచ్చాయి. సీడ్ కంపెనీలను ఎంపిక చేసే సమయంలో జిల్లా మత్స్యశాఖ అధికారి, జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షులు, జిల్లా కేంద్రానికి చెందిన ఓ తహసీల్దార్, జిల్లాపశుసంవర్థకశాఖ అధికారి నేతృత్వంలోనే సీడ్ కంపెనీలనుపరిశీలిస్తుంది. అక్కడ వాటి నాణ్యతను పరిశీలిస్తుంది. ఆ తర్వాత ఏ మండలానికి, ఏ గ్రామానికయితే చేప పిల్లలను కాంట్రాక్టర్ తీసుకువస్తారో.. అక్కడ జిల్లా మత్స్యశాఖ అధికారి, జిల్లా మత్స్యసహాకార సంఘం అధ్యక్షులు, మండల తహసీల్దార్, ఎంపీడీవో, జీపీ కార్యదర్శి, ఆ గ్రామమత్స్యశాఖ ప్రతినిధులు వాటి నాణ్యతను పరిశీలించి నాణ్యంగా ఉంటేనే వాటిని చెరువుల్లో వదులుతారు. కానీ మత్స్యసహాకార సంఘాలు మినహా ఎవరు పరిశీలించకపోవడం వల్లే చేప చిన్నబోయింది. చెరువులు, కుంటల్లో బొచ్చ, రవ్వ, బంగారుతీగ, రకరకాల చేపపిల్లలనుపంపిణీ చేయాల్సి ఉండగా నాసిరకం చేపపిల్లలను తీసుకువచ్చి పంపిణీకి సిద్దపడ్డారు. పైగా చేపపిల్లలు ఉండాల్సిన సైజు కంటే తక్కువ, నాసిరకం చేపపిల్లల పంపిణీ చేస్తున్నారని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

పెద్దవంగర, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : తాళంవేసి ఉన్న ఇంట్లో బంగారం, వెండిని చోరి చేసిన సంఘటన మండలంలోని చిన్నవంగరలో చోటు చేసుకుంది. సోమవారం ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం... చిన్నవంగరకు చెందిన బోదపల్లి అశోక్ రోజు వారీగా వ్యవసాయ పనుల నిమిత్తం మధ్యాహ్నం సమయంలో ఇంటికి తాళం వేసి వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్ళాడు. అశోక్ ఎనిమిదేళ్ల కుమారుడు వంశీ పాఠశాల నుంచి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉంది. దీంతో తండ్రి అశోక్‌కు సమాచారం అందించాడు. సమాచారం అం దుకున్న అశోక్ ఇంటికి వచ్చి చూసేసరికి బీరువాలో ఉన్న 3 తులాల బంగారు పుస్తెలతాడు, 18 గ్రాముల బంగారు కమ్మల బుట్టాలు, 30 తులాల వెండి పట్టా గొలు సులు, అశోక్ తల్లి భద్రమ్మకు చెందిన 18 గ్రాముల బంగారు కమ్మల బు ట్టాలు, 40 తులాల కాళ్ల కడియాలు 15 తులాల వెండి పట్టా గొలుసులు కనిపించలేదు. దీంతో బాధితుడు బోదపల్లి అశోక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

మరిపెడ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం మరిపెడ మండల యూటీఎఫ్ 11వ మహాసభలను స్థానిక హార్ట్‌ఫుల్‌నెస్ సెంటర్‌లో నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల సాధనకు యూటీఎఫ్ నిరంతరం పోరాడుతున్న విషయాలను గుర్తు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మళ్లీ నర్సిరెడ్డిని గెలిపించాలని టీచర్లకు విజ్ఞప్తి చేశారు. సంఘంలో చేరిన లింగానాయక్, రజిత, కల్యాణి, నెహ్రూ, రాందాస్, వీరన్న, నరేశ్‌లకు సభ్యత్వం అందచేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు యాకుబ్, వెంకటేశ్వర్లు, జనార్ధనాచారి, రాంచంద్రు, మండల బాధ్యులు గోవర్ధన్, ప్రభాకర్, యాకయ్య, లాల్‌చంద్, దేవ్లా, రామకృష్ణ, మురళీకృష్ణ, ఉప్పలయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రెండు దఫాలుగా చేపపిల్లల విడుదల

గూడూరు, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : రెండు దఫాలుగా చేపపిల్లలను విడుదల చేస్తున్నట్లు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ ఫిషరిస్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. గూడూరు మండలం బొద్దుగొండ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేపపిల్లల విడుదల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గొడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ.. తుఫాన్‌ప్రభావం వల్ల చేపపిల్లల ఉత్పత్తి తగ్గిందన్నారు. రెండు తెలుగురాష్ట్రాల్లో భారీ వర్షాలు కురియడం మూలంగా చేపపిల్లల పెంపకానికి ఆటంకం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు అశోక్, జంపయ్య, వెంకన్న పాల్గొన్నారు. కాగా గూడూరులో ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో వీరస్వామి, మండల వ్యవసాయశాఖ అధికారి అబ్దుల్ మాలిక్ ప్రారంభించారు. గూడూరు మండలంలో 87 చెరువుల్లో 9.87 లక్షల చేపపిల్లలను సొసైటీలకు అందజేశారు. ఫిషరిస్ అధికారులు వేణు పాల్గొన్నారు.

ఆశాలకు టీఏ, డీఏలు అందించాలి

నెహ్రూసెంటర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : వివిధ పరీక్షల సమయంలో పరీక్ష సెంటర్ల వద్ద ఏర్పాటు చేసే మెడికల్ క్యాంపుల్లో పాల్గొనే ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు టీఏ, డీఏలు అందించాలని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి (డీఎంఅండ్‌హెచ్‌వో) గుండాల మురళీధర్‌కు వివిధ డిమాండ్లతోకూడిన వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. విజయకుమారి, సుమలత, సీహెచ్.లలిత, మమత, పి.అరుణ, జి.బబిత పాల్గొన్నారు.

ఉద్యమాల ఊపిరి.. ప్రచారాల మాధ్యమంగా పాట

మహబూబాబాద్ టౌన్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఉద్యమాల ఊపిరిగా... ప్రచారాల మాధ్యమంగా పాట ఎంతగానో ప్రసిద్ధిగాంచిందని , స్వరాష్ట్ర సాధనలో పాటలే చైతన్య దీపికలై రాష్ట్ర ఆవిర్భావానికి నాంది పలికాయని ప్రముఖ రచయిత. కవి కందుల ప్రేమ్‌కుమార్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో హైస్కూల్ స్థాయి విద్యార్థులకు సోమవారం దేశభక్తి గీతాల పోటీలను నిర్వహించారు. అనంతరం ప్రేమ్‌కుమార్‌ను శాలువాలతో సత్కరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, లైబ్రరీయన్స్ విజయేందర్ పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

తొర్రూరు, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : వ్యాపారులు మునిసిపల్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని మునిసిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని వివిధ వ్యాపార సంస్థలను పరిశీలించి ఆయన మాట్లాడుతూ తొర్రూరు మునిసిపాలిటీ అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మిస్తున్న నూతన డ్రైనేజీ కాలువలపై కొందరు వ్యాపారులు రోడ్డుపై సామాన్లు పెడుతున్నారని, బిర్యానీ సెంటర్ నిర్వాహకులు కాలువలపైనే వ్యాపారాలు చేస్తున్నారని వారిపై చర్యలుంటాయని హెచ్చరించారు. డ్రైనేజీ ఆక్రమించి కట్టడాలు చేపట్టినా, వ్యాపారాలు చేసినా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తొలగిస్తామని హెచ్చరించారు.

యువకుడి మరణం.. మరో ఐదుగురికి ప్రాణదానం

మహబూబాబాద్ టౌన్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ ఎల్‌బీజీనగర్‌కు చెందిన బొజ్జ భిక్షపతి-మంగమ్మల కుమారుడు వరుణ్ (23) సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలో కోళ్లఫారంలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తూ జీవిస్తున్నాడు. ఈ నెల 6న పనిమీద మోతె నుంచి కేశవపురంకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. అతడిని వెంటనే సూర్యాపేట జిల్లా ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. 8న వరుణ్ బ్రెయిన్ డెడ్ కావడంతో వైద్యుల సూచన మేరకు తల్లిదండ్రులు స్పందించి ఆ యువకుడి రెండు కిడ్నీలు, రెండు నేత్రాలు, లివర్‌ను దానం చేశారు. దీంతో మరో ఐదుగురి ప్రాణాలు కాపాడినవారయ్యారు. నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం తగిన సాయం అందించి ఆదుకోవాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేస్తున్న కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి, వాసు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు ఉన్నారు.

● మహబూబాబాద్ టౌన్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ మునిసిపల్ పరిధిలోని శనిగపురం గ్రామంలో సోమవారం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన మునిసిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న మాట్లాడుతూ...రైతులంతా ఎండబెట్టిన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. మండల వ్యవసాయఅధికారి తిరుపతిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు బానోత్ హరిసింగ్, భూక్య శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ పద్మం ఉపేంద్రమ్మ, రవీందర్‌రెడ్డి, మల్లయ్య శ్రీను, ఉప్పలయ్య, మెప్మా డీఎంసీ విజయ పాల్గొన్నారు.


చెర్లపాలెంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ప్రజాపాలన విజయోత్సవసభను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ టౌన్, నవంబరు 18: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న నేపథ్యంలో హనుమకొండలో ఈ నెల 19న నిర్వహించనున్న ప్రజాపాలన విజయోత్సవ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య పిలుపునిచ్చారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు అంజయ్య ఆరోపించారు. మహబూబాబాద్ మునిసిపల్ అభివృద్ధికి రూ.50 కోట్లు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. లగచర్లలో రైతులను ప్రేరేపించి అధికారులపై దాడులు చేయించిన చరిత్ర బీఆర్ఎస్‌దని మండిపడ్డారు. సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షుడు నీరుటి లక్ష్మీనారాయణ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ రవినాయక్, గుగులోతు వెంకట్‌నాయక్, కోడి శ్రీను, పింద్రాల రాం దాసు, చెన్నూరి విజయలక్ష్మి, నాజర్, భూక్య లక్ష్మి, వీరన్న పాల్గొన్నారు.

● కురవి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : వరంగల్‌లో ఈ నెల 19న జరిగే సీఎం రేవంత్‌రెడ్డి సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రంగౌడ్ అన్నారు. కురవి మండలం నల్లెల్లలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కోర్నె రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, గార్లపాటి వెంకట్‌రెడ్డి, బి.రామునాయక్, బండి శ్రీనివాస్, అంబటి వెంకటనారాయణ, మోహన్‌రావు, పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఘనపురపు అంజయ్య

బహిరంగ మలమూత్రవిసర్జన

రహిత పట్టణంగా తీర్చిదేద్దేందుకు కృషి

మహబూబాబాద్ టౌన్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ సర్వేక్షన్-2024-25లో భాగంగా మహబూబాబాద్‌ను బహిరంగ మల మూత్రవిసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరు పాటు పడాలని మునిసిపల్ కమిషనర్ నోముల రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పట్టణం స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఓడీఎఫ్ ప్లస్‌ప్లస్ కార్యక్రమంలో పాల్గొననుందని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

వ్యక్తిపై కేసు

కురవి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : కురవి పోలీస్‌స్టేషన్ పరిధిలో నిమల్యాల గ్రామంలోని జేవీఆర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో 12 వేపచెట్ల మృతికి కారణమైన గడ్డమీది వీరయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. వీరయ్య వేపచెట్లను చంపేందుకు వాటి బేరడు సుమారు నాలుగు అడుగుల మేర తొలగించడంతో 12 వేపచెట్లు ఎండిపోయి చనిపోయాయని ఎస్సై వెల్లడించారు. వీటి విలువ సుమారు రూ.3 లక్షల వరకు ఉంటుందన్నారు. జేవీఆర్ పరిశోధన సంస్థ సైంటిస్టు అడ్లూరి ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వీరయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వెల్లడించారు.

అసత్య ప్రచారాలను మానుకోవాలి

గార్ల, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం పై బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకొమని మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణాగౌడ్ అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్‌లాల్ నాయక్, నాయకులు గుండా వెంకట్‌రెడ్డి, షంషాద్ బేగం, హతీరాం నాయక్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

కురవి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : నెల్లికుదురులో ఈ నెల 17న జరిగిన రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీల్లో కురవి గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థినులు అండర్- 17, అండర్-19 విభాగాల్లో గోల్డ్ మెడల్ సాధించారని హెచ్ఎం.బాబు, హెచ్‌డబ్ల్యూవో ఎం.సునిత తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన జి.స్వాతి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని విద్యార్థినులను సోమవారం పాఠశాలలో అభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ పి.అనిల్‌కుమార్, పీఈటీ సుశీల, ఉపాధ్యాయులు అమర్‌సింగ్, బి.వెంకన్న, సీహెచ్.రవి, మంగీలాల్, శ్రీను, బాలరాజు, శారద తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా కృష్ణ


కృష్ణ

కేసముద్రం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా కేసముద్రం స్టేషన్‌కు చెందిన మారగాని కృష్ణను నియమిస్తూ రాష్ట్ర న్యాయసంబంధాల శాఖ కార్యదర్శి ఆర్.తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. 2005 నుంచి హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న ఆయన్ను షాద్‌నగర్, బాదంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ల తరపున హైకోర్టు స్టాడింగ్ కౌన్సిల్ అడ్వకేట్‌గా నియమించారు. మూడేళ్ల పాటు ఆయన ఈ బాధ్యతల్లో కొనసాగుతున్నారు. ఆయన నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ప్రమాదవశాత్తు వరిపొలం దగ్ధం

నెల్లికుదురు, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాతు నిప్పు అంటుకొని వరిపొలం దగ్ధమైన సంఘటన మండలంలోని రామన్నగూడెంలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం మల్యాల చంద్రయ్యకు చెందిన ఎకరం వరిపొలం ప్రమాదవశాతు నిప్పు అంటుకుంది. స్థానికులు మంటలార్పడానికి పొలం వద్దకు చేరుకునేలోపే దగ్ధమైంది. రూ. 60 వేలు నష్టం జరిగిందని రైతు చంద్రయ్య ఆవేదన వ్యక్తం చేశాడు.

విద్యార్థులకు నగదు విడుదల చేయాలి

కురవి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో బెస్ట్ అవెలబుల్ స్కీం కింద విద్యనభ్యసించే విద్యార్థుల నగదును తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు, మాలోతు కిషన్ మాట్లాడారు. ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి దళిత, గిరిజన విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భాస్కర్ పాల్గొన్నారు.

ఎన్టీవీఎస్ జిల్లా అధ్యక్షుడిగా వీరేష్‌నాయక్

మహబూబాబాద్ టౌన్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి):నవ తెలంగాణ విద్యార్థి సంఘం (ఎన్టీవీఎస్) మానుకోట జిల్లా అధ్యక్షుడిగా చిన్నగూడూరు మండలం బాబోజీ తండాకు చెందిన ధరంసోత్ వీరేష్‌నాయక్ ఎన్నికయ్యారు. మహబూబాబాద్ ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో సోమవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్ననాయక్ నేతృత్వంలో సంఘ సభ్యులంతా సమావేశమై వీరేష్‌నాయక్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. కాగా వీరేష్‌నాయక్ గత పదేళ్లుగా సంఘం మానుకోట డివిజన్ కార్యదర్శిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేసి విద్యారంగ సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి వీరేష్‌నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

తెగిపోయిన చెరువులను పునరుద్ధరించాలి

నెల్లికుదురు, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఆకాల వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాలలో తెగిపోయిన చెరువులు, కుంటలను పునరుద్ధరించాలని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారధి మాట్లాడారు. కార్యక్రమంలో అజయ్ సారధిరెడ్డి, వరిపెల్లి వెంకన్న, బైసస్వామి, తూటి వెంకట్‌రెడ్డి, చిర్ర సత్యనారయణ, చిర్ర వెంకన్న, బి వెంకన్న,పెరుగు కుమార్ పాల్గొన్నారు.

వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలి

మహబూబాబాద్ రూరల్,నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యం అందించాలని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం అన్నారు. మహబూబాబాద్ మండలం కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ మౌనిక, రాజు, వెంకట్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టీఆర్‌వీఎస్ కురవి మండల అధ్యక్షుడిగా శంకర్

కురవి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి కురవి మండల అధ్యక్షులుగా ధరంసోత్ శంక ర్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర్ల ఉపేందర్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు కురవి మండల కేంద్రంలో సోమవారం శంకర్‌కు నియామకపత్రం అందిం చారు. మండల అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ.. తన నియామకానికి కృషి చేసిన సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు మహ్మద్ మున్నా, రాష్ట్ర అధ్యక్షులు షేక్.నయీామ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర్ల ఉపేంద ర్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సునీల్, జిల్లా మహిళ అధ్యక్షురాలు మూసిపట్ల జ్యోతి తదితరులకు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.


నియామక పత్రం ఇస్తున్న ఉపేందర్

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

నర్సింహులపేట, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వంతడుపల గ్రామానికి చెందిన ఓ బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కాంగ్రెస్ శ్రేణులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కమటం వెంకన్న మాట్లాడుతూ గ్రామానికి చెందిన అలువాల మంగమ్మ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్ కృషి మేరకు రూ.12,500 మంజూరు కాగా, చెక్కు రూపంలో బాధితురాలికి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాకయ్య, అంజయ్య, నాగేశ్వర్‌రావు, లింగయ్య, రాములు, ఉపేందర్, బిచ్చునాయక్ తదితరులు ఉన్నారు.